నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం 20 మార్చి 2024 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# రూల్స్ ప్రతిపక్షంకే... అధికార పక్షంకు కాదు...

**నెల్లూరు, ప్రతినిధి మూరంరెడ్డి. సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్) : ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడం తో ఎన్నికల నియమావళి తప్పనిసరిగా అమలవుతుందని అందరు భావించారు. జిల్లా స్థాయి అధికారులు సైతం ఎన్నికల నియమావళి పాటించకపోతే చర్యలు తప్పవని అర్భాటంగా ప్రకటించారు. క్షేత్రస్థాయి లో మాత్రం ఎన్నికల రూల్స్ ప్రతిపక్షాలకే తప్ప అధికార పక్షంకు కాదని నిరూపించే సంఘటనలు జిల్లా లో కోకొల్లలుగా జరుగుతున్నాయి. నెల్లూరు జిల్లా లో ఎన్నికల నియమావళి అమలు జరగడం ప్రశ్నర్థకంగా మారిపోయింది. పలు నియోజకవర్గాలలో వాలంటీర్లు, వి. ఆర్. ఓ లు, బ్యాంకు అధికారులు వైస్సార్సీపీ ప్రచారంలో పాల్గొంటున్నారు. వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదు అని ఎన్నికల కమిషన్ ఎన్నిసార్లు హెచ్చరించిన వారు పట్టించుకోక పోవడం విశేషం.**

మండల కేంద్రమైన సంఘం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రసాద్ అనే వాలంటీర్ జన్మదినము వేడుకలను వైస్సార్సీపీ నాయకులు ఘనంగా జరిపారు. మండల వైస్సార్సీపీ నేత రఘునందన్ రెడ్డి వాలంటీర్ ప్రసాద్ కు స్వీట్ తినిపించి తమకు ఎన్నికల రూల్స్ అడ్డుకాదని నిరూపించారు. ఎన్నికల నిభందనలు ఉన్నా ఎం. పి. పి. కార్యాలయం లో ఇలా జరగడం పై ప్రజలు రూల్స్ ప్రతిపక్షం కు మాత్రమేనని అధికార పక్షం కు కాదని చర్చించుకుంటున్నారు.

ఈ కార్యక్రమం ప్రభుత్వ కార్యాలయం లో జరుగుతున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడక పోవడం విశేషం. అలాగే సంఘం లోని ఒక ర్యాలీ లో వాలంటీర్లు బాల అంకయ్య, ప్రసాద్ లు స్వయంగా వైస్సార్సీపీ జెండాలు పట్టుకొని పాల్గొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం లో వైస్సార్సీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి ఎన్నికల్లో వాలంటీర్లు, వి. ఆర్. ఓ. లు పాల్గొంటూ ఫొటోలకు పోజులిస్తున్నారు. ఉదయగిరి నియోజకవర్గం లో వైస్సార్సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తన ప్రచారం లో స్థానిక వాలంటీర్లను ముందు ఉంచి ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా లోని పలుచోట్లా ప్రభుత్వ భవనాలకు వేసిన వైస్సార్సీపీ రంగులు తొలగించడం అధికారులకు తలనొప్పి గా మారింది. ఆ రంగులను తొలగించడం వీలుకాకపోవడం తో తెల్లరంగు వేయాలని నిర్ణయించారు.

తెల్లరంగు వేసేందుకు నిధులు కొరత ఉండడం తో ఏమి చేయాలో తెలియక అధికారులు మదనపడుతున్నారు. ధీంతో పలుచోట్ల ప్రభుత్వ భవనాలు వైయస్సార్సీపీ రంగులతోనే దర్శనమిస్తున్నాయి. అధికారులు ఎంత చెప్పిన వాలంటీర్లు, కొందరు క్రింది స్థాయి అధికారులు లెక్కచేయకుండా నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. వీరిపై చర్యలు తీసుకోవాలంటే పై స్థాయి నుంచి వత్తిళ్ళు వస్తుండడం తో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. నెల్లూరు పార్లమెంట్ వైస్సార్సీపీ అభ్యర్థి గా ఆ పార్టీ లో రెండవ స్థానం లో ఉన్న విజయసాయి రెడ్డి పోటీలో ఉండడం అధికారులను ఆందోళనకు గురించేస్తుంది. బటన్లు నొక్కడం, సంక్షేమ పథకాలు, వాలంటీర్లు సహకారం తో వచ్చే ఎన్నికల్లో తాము అధికారం లో ఉంటాము అని ఇప్పుడు ఎక్కువ చేస్తే తరువాత శంకర గిరి మాన్యాలు తప్పవని హెచ్చరిస్తున్నట్లు సమాచారం. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ చొరవ తీసుకొని అధికారులలో ధైర్యం నింపితే తప్ప ఎన్నికల నిబంధనలు అమలు కావడం అసాధ్యమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



వైస్సార్సీపీ నాయకుడు రఘునాద రెడ్డి ప్రభుత్వ కార్యాలయంలో వాలంటీర్ ప్రసాద్ కు స్వీట్ తినిపిస్తున్న దృశ్యం.



వైస్సార్సీపీ ఎన్నికల ప్రచారంలో వాలంటీర్లు ప్రసాద్, బాల అంకయ్య లు జెండాలు మోస్తున్న దృశ్యం



ప్రభుత్వకార్యాలయంలో వాలంటీర్ ప్రసాద్ జన్మదిన వేడుకలు

## వైకాపా కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి కాకాణి..




**పొదలకూరు మేజర్ న్యూస్..** పట్టణంలో మంగళవారం సాయంత్రం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాలు అన్నీ అమలు చేసినట్లు గుర్తు చేశారు. చెప్పినటువంటి హామీలను నిలబెట్టుకొని జగన్మోహన్రెడ్డి ప్రజల వద్దకు వచ్చి.. మీ హామీలు నిలబెట్టుకున్నాను.. మీరు నాకు ఆశీస్సులు అందించడని కోరుతున్నారని తెలిపారు. 2014 ఎన్నికల ముందు టిడిపి, జనసేన, బిజెపి, ఒక్కటై అనేక హామీలు ఇచ్చి.. ఒక్క హామీని నిలబెట్టుకోలేదన్నారు. 2019 ఎన్నికల సమయంలో చంద్రబాబు మోడీని నిమర్శించాడని..

మిగతా 2లో

## జిల్లా వరప్రసాదిని సోమశిల జలాశయం

**- డ్యామేజిలను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం - నిలిచిపోయిన మరమ్మత్తులు**





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** జిల్లా వరప్రసాదిని, రైతుల పాలిట ఆధునిక దేవాలయం, నెల్లూరు జిల్లారైతులకు సాగునీరు, ప్రకాశం జిల్లాకు సాగునీరు, తమిళనాడుకు తాగునీరందిస్తున్న సోమశిల ప్రాజెక్టు భధ్రతపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని సర్వత్రా విమర్శిస్తున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని అనంతసాగరం మండలంలో ఉన్న సోమశిల జలాశయాన్ని ఇటీవల నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ పరిశీలించారు. రెండేళ్ళ క్రితం వరదలకు సోమశిల జలాశయం ముంగిట ఆఫ్రాన్ పూర్తిగా దెబ్బతిన్నది. ప్రభుత్వం అక్కడి డ్యామేజిల గురించి సక్రమంగా పట్టించుకొనకపోగా మళ్ళీ గత ఏడాది కూడా భారీ వర్షాలు కురవడం, ఈదపా గత 3రోజులుగా ఓమోస్తరు వర్షం కురుస్తుండడంతో మరింతగా పగుళ్ళు పెరుగుతాయని, ఆందోళన చెందే పరిస్థితి ఏర్పడిందని శ్రీధర్ పేర్కొన్నారు. సోమశిల, కండలేరు జలాశయాలు, నెల్లూరు, సంగం బ్యారేజిలు, కనిగిరి,సర్వేపల్లి రిజర్వాయర్లు తదితరాల్లో దాదాపు180టిఎంసిల నీటిని రైతులకు అందించే పరిస్థితి కాగా అందుకు కీలకం సోమశిల ప్రాజెక్టు

మిగతా 2లో

## ఎన్నికల సిబ్బంది ట్రైనింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆర్.ఓ వికాస్ మర్మత్



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు నగర నియోజకవర్గం - 117 సార్వత్రిక ఎన్నికల సిబ్బంది శిక్షణ కోసం జరుగుతున్న ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., పర్యవేక్షించారు. స్థానిక డి.కె. మహిళా కళాశాలలో శిక్షణా తరగతుల కేంద్రాన్ని అధికారులతో కలిసి కమిషనర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శిక్షణకు సుమారు 570 మంది సిబ్బంది హాజరుకానున్నారని తెలిపారు. సిబ్బందికి అవసరమైన తాగునీటి ఏర్పాట్లు, స్టడీ మెటీరియల్, ఇంటీరియర్ వసతులు, విద్యుత్ సౌకర్యం, ఎల్ఈడి వెలుగులు, ఇంటర్నెట్, ఫర్నిచర్, సాంకేతిక

మిగతా 2లో

# జిల్లా వరప్రసాదిని సోమశిల జలాశయం

అని , ఇంతటి ప్రాధాన్యత కలిగిన సోమశిల జలాశయం వద్ద 2021 నవంబరులో తుఫాన్లు, వరదల సమయంలో ముందుభాగాన పలు దిమ్మెలు, కాలువలు తదితరాలు దెబ్బతిన్నాయని, 20నుండి30అడుగుల గోతులు పడ్డాయని, ఈవిషయయమై తాను అప్పట్లో పర్యటించి పరిశీలించి తమ పార్టీ అధినేత ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళామని, ప్రాజెక్ట్ కమిటీ పర్యటించి పరిశీలించి నివేదిక కూడా ప్రభుత్వానికి ఇచ్చారని శ్రీధర్ పేర్కొన్నారు. దెబ్బతిన్న వాటికి అత్యవసరంగా మరమ్మత్తులు చేయకుంటే తీవ్ర నష్టంవాటిల్లే ప్రమాదం ఉందని , జలాశయం ముంగిట పెద్ద గోతులు ఏర్పడితే జలాశయపునాదులకు దెబ్బతగిలే పరిస్థితి ఉత్పన్నమవుతుందని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు,చిత్తూరు,ప్రకాశం జిల్లాల సాగునీరు, తమిళనాడుకు తాగునీరు అవసరాలు తీరుస్తున్న అత్యంత ప్రాధ్యాన కలిగిన, ప్రయోజనకరమైన ప్రాజెక్టు అని, అలాంటి ప్రాజెక్టు వద్ద డ్యామేజిలు జరిగి రెండేళ్ళు కాగా ప్రభుత్వం ఏడాదిపాటు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించి గత సంవత్సరం మరమ్మత్తులకు 110కోట్లు రూపాయల నిధులు మంజూరు చేసింది. అయితే కాంట్రాక్టర్ 30నుండి35 శాతం పనులుచేయగా దాదాపు 22కోట్ల రూపాయలు బిల్లుల పెండింగ్ పడడంతో పనులు నిలిపివేశారు. ఇక నాటినుండి నేటివరకు పనులు పున:ప్రారంభం కాలేదు. ఇలాంటి ప్రాధాన్యతగల ప్రాజెక్టుల పట్ల పాలకుల చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తుందని పలువురు విమర్శిస్తుండగా మళ్ళీ బారీ వర్షాలు కురిస్తే సోమశిల జలాశయ భద్రత ప్రశ్నార్ధకంగా ఉంటుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. డౌన్‌స్ట్రీమ్ పనుల్లో ప్రధానంగా డైవర్షన్‌కెనాల్ (11,12గేట్లు ఉన్న కాలువ) వరదలకు దెబ్బతినగా డివైడింగ్‌వాల్ పనులు తొలిగా పూర్తిచేయాలని అధికారులు ఆదేశించినా కాంట్రాక్టర్ ఆదిశగా పనులు చేయలేదు. గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమశిలకు విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి దృష్టికి ఈపనుల విషయం 6నెలల క్రితం అక్కడి ప్రజలు తీసుకెళ్ళగా. ప్రభుత్వంతో మాట్లాడి అక్టోబర్,నవంబరునెలల్లోగా పూర్తిచేయిస్తామని హామీ ఇచ్చారని అక్కడివారు చెబుతున్నారు. కాగా రెండునెలల క్రితం విక్రమ్‌రెడ్డి సిఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసినపుడు ఈ సోమశిల డ్యామేజిల మరమ్మత్తుల గురించి వివరించారు. ప్రతిఏటా నవంబరు నెలలో వరదలు సంభవించడం, పైతట్టు ప్రాంతాలనుండి అధికంగా నీరు జలాయానికి చేరడం, అధికమైతే పెన్నానదికి , ఉత్తర,దక్షిణ కాలువలకు విడుదల చేయడం జరుగుతుంది. ఈదపా తీవ్ర వర్షాభావం కాగా జలాశయంలో తక్కువగా నీరు ఉండడం, వదరనీరు వచ్చే పరిస్థితి లేకపోగా తాజాగా 3రోజులుగా వర్షం ఓమోస్తరుగా కురవడం, భారీ వర్షాలు అంటూ వాతావరణశాస్త్రవేత్తలు హెచ్చరించడంతో మళ్ళీ సోమశిల జలాశయం ముంగిట దెబ్బతిన్న ప్రాంతంలో ప్రమాదకరపరిస్థితి ఏర్పడుతుందా అనే సందేహం పలువురిలోర్పడింది.

వెంటనే నిలిచిన పనులు పున:ప్రారంభించకుంటే నెల్లూరు నగరం, నదీపరీవాహక ప్రాంతాలకు పెనుప్రమాదకర పరిస్థితులు ఉంటాయని జనాలు అభిప్రాయపడుతున్నారు. జిల్లా రైతాంగానికి ఆయువుపట్టుగా ఉన్న సోమశిల జలాశయాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు సత్వరమే నిధులు కేటాయించి బిల్లులు చెల్లించి మరమ్మత్తులు జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతన్నలు కోరుతున్నారు. ఎన్నికల నగారా మోగినా ఈపనులు గతంలో ప్రారంభించినవే అయినందున అధికారులు ఏదేని చర్యలు తీసుకుంటారేమో చూడాల్సి ఉంది.

# ఆడంబరంగా ఆరంభం -తూతూమంత్రంగా నిర్మాణం






## -బైపాస్‌రోడ్డు పనులు సగానికేపరిమితం

## -మళ్ళీ గుంటలు యధాతధం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోనుండి నెల్లూరు–ముంబాయి జాతీయ రహదారి వరకు ఉన్న బైపాస్‌రోడ్డు అడుగడునా గుంటలమయమై వాహనకారులకు, పాదచారులకు అవస్థలుగా ఉండగా అనాదిగా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, గుంటలు మరింతగా ఇబ్బంది పెడుతున్నాయని అందరూ వాపోతుండగా ఏడెనిమిదినెలలక్రితం పనులు ఆడంబరంగా ప్రారంభించి అర్ధాంతరానికే పరిమితం చేశారు. ఏదో తూతూమంత్రంగా కొంత మేరకే తారురోడ్డు నిర్మించి మిగతా ప్యాచింగ్‌లతో సరిపెట్టారు. మళ్ళీ స్వల్పకాలంలోనే గుంటలు పడుతూ అవస్థలు ఆరంభమవుతున్నాయని అందరూ విమర్శిస్తున్నారు. ఈమార్గంలో బస్సులు నడవకున్నా ఇతర వాహనాలన్నీ ఇదేమార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. అదీగాక వాకింగ్ కోసం నిత్యం అధికంగా జనాలు ఈమార్గంలో నడుస్తుంటారు. రోడ్డుకు అడగుడునా పెద్ద గుంటలు పడి రోడ్డు దెబ్బతిని ఉండడంతో అటు వాహనకారులకు, ఇటు పాదచారులకు అసౌకర్యంగా, ఇబ్బందిగా ఉందని పలువురు వాపోతుండేవారు. గతంలో ఈరోడ్డు దుస్థితి పరిశీలించి చర్యలు తీసుకోవాలంటూ సిపిఎం పాదయాత్ర చేయగా జనసేన రోడ్డుపై బైఠాయించి ధర్నా కూడా చేశారు. ప్రాధాన్యత కలిగిన ఈరహదారికి కనీస మరమ్మత్తులు చేపట్టాలన్న ఆలోచన అటు అధికారుల్లో కానీ, ఇటు పాలకుల్లో కానీ కలుగకపోవడం లేదని, తరచూ ఇదే మార్గంలో ప్రయాణించే అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు ప్రయాణీకులు,



వాహనకారులు వ్యాఖ్యానిస్తుండేవారు. కాగా అప్పటి మంత్రి మేకపాటి గౌతంరెడ్డి ప్రత్యేకశ్రద్ధతో 76.5లక్షల రూపాయలు మంజూరు చేయించారని అధికారులు తెలిపారు. 2021మార్చినెల 3వతేదీన డియి సాంబశివరావు, ఏయి ఉమామహేశ్వరరావులు ఈరోడ్డు పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఒక జెసిబి పెట్టి పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. తదుపరి రోడ్డుకు కొంత మట్టి, డస్ట్ తోలారు., గుంటలను తాత్కాలికంగా పూడ్చారు. మిగతా పనులు చేయకుండా నిలిపివేశారు. కాగా ఏడాదిక్రితం క్రితం ఈరోడ్డును నెల్లూరు–ముంబాయిరోడ్డు నుండి ఆరంభంలో తారురోడ్డు కొంతవరకే వేసి మిగతా రోడ్డుకు గుంటలుపడినచోట్ల అరాకొరాగా ప్యాచ్‌లు వేశారు. మళ్ళీ స్వల్పకాలంలోనే ఈరోడ్డు దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. పలుచోట్ల పెద్ద గుంటలు పడ్డాయి. ఒకచోట రోడ్డు ఛిద్రమవుతుంది, పూర్తిగా తారురోడ్డు అని, 76.5లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయని చెబుతుండిన అధికారులు కొంతమేరకే వేయడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. మరి పూర్తిగా రోడ్డు వేసేలా అధికారులు స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

# వైకాపా కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి కాకాణి..

మోడీ చంద్రబాబు ను విమర్శించాడని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి బలమైన శక్తిగా అవతరించాడు కాబట్టే ఈ ఎన్నికల్లో తిరిగి మళ్ళీ జనసేన, బిజెపి ,టిడిపి ఒకటయ్యాయని పేర్కొన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఆలోచన చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించి, జగన్మోహన్ రెడ్డికి ఆశీస్సులు అందించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికలకు ముందే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి శుభం కార్డు పడిపోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బంది ట్రైనింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆర్.ఓ వికాస్ మర్మత్

ఉపకరణాలు, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కోసం అవసరమైన ప్రొజెక్టర్లు, అత్యవసర జనరేటర్, శిక్షణ గదుల్లో ఏసి ల ఏర్పాట్లను ఇంజనీరింగ్ విభాగం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణ ఏర్పాట్లను నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం పర్యవేక్షించాలని ఆదేశించారు. శిక్షణ తరగతుల నిర్వహణ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి, హాజరయ్యే సిబ్బంది ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు వహించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శర్మద, సిటీ ప్లానర్ దేవీ కుమారీ, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, టిపిఆర్ఓ ప్రసాద్, ఎస్.ఈ సంపత్ కుమార్, అర్బన్ తహశీల్దార్ వెంకటేశ్వర రావు, మేనేజర్ ఇనాయతుల్లా, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ.ప్రసాద్, డి.ఈలు, ఏ.ఈలు, ఎన్నికల డిటి లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నియమావళి ఉల్లంఘించిన నలుగురిపై చర్యలు

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో ఎన్నికల నియమావళిని ఉల్లాంఘించిన నలుగురి పై వివిధ చట్టాల ద్వారా చర్యలు తీసుకున్నామని స్థానిక ఆర్డీవో కె. మధులత పేర్కొన్నారు . చేజర్ల మండలం పాడేరులో వైసీపీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఒక వి ఆర్వో, ఇద్దరు వాలంటీర్లు, సంగం మండలంలో ఒక వాలెంటీర్ లపై కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నామని ఆమె తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఎవరైనా ఉద్యోగులు ఎన్నికల నియమావళిని ఉల్లాంఘిస్తే చర్యలుతప్పవని మధులత హెచ్చరించారు.



**కోవూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం జాతీయ అధికార ప్రతినిధిగా నియమితులైన పోలంరెడ్డి దినేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిన తెదేపా కోవూరు మండల ప్రధాన కార్యదర్శి మరియు పోతిరెడ్డి పాలెం ఎంపీటీసీ సభ్యులు యద్దలపూడి నాగరాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా అలాగేకోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే తెదేపా అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో వారు ఇరువురిని కలిసి పుష్ప గుచ్ఛం అందించి ప్రశాంతిరెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో తెదేప సీనియర్ నాయకులు తిరుమురు అశోక్ రెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, తెదేపా మండల అధ్యక్షులు ఇంత మల్లారెడ్డి తదితరులు ఉన్నారు

# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి.





## ఎస్సై ప్రసాద్ రెడ్డి

## ఏఎస్ పేటలో పారా మిలటరీ కవాతు

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండలంలోని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్పేట ఎస్సై ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారుమంగళవారంమండలంలోనిఅబ్బిపురం,సి.బి.వరం, ఏ ఎస్ పేట గ్రామాల్లో ఎస్సై ప్రసాద్ రెడ్డి, ఆధ్వర్యంలో కేంద్ర పారా మిలిటరీ బలగాలు కవాతు నిర్వహించారు.ఆయా గ్రామాల్లోని ప్రధాన రహదారుల గుండా రూట్ మార్చ్ చేశారు. 60 మంది మిలిటరి బలగాలు స్థానిక పోలీసులతోకవాతులో పాల్గొన్నారు. ఎస్సై ప్రసాద్ రెడ్డి, మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో మిలిటరి కవాతు నిర్వహించామన్నారు. ఎన్నికలపై ప్రజల్లో ఉన్న అభద్రతా భావాన్ని తొలగించేందుకు పోలీసుల ఆధ్వర్యంలో కవాతు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. నాయకులు ఇచ్చే తాయిలాలకు ఆశపడి విలువైన ఓటును అమ్ముకోవద్దని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమని, నచ్చిన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు, అనుమానితులు తిరిగితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు కేంద్ర, పారా మిలటరీ బలగాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండలంలోని అనుమసముద్రంచందలూరుపాడు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం తాహసిల్దార్ కే రవికుమార్ పరిశీలించారు ఈ సందర్భంగా తహసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 38 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు 2024 సార్వత్రిక ఎన్నికల పురస్కరించుకొనిపోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు సిబ్బందికి అవసరమైనమౌలిక వసతులను ఏర్పాటుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు పోలింగ్ కేంద్రాల వద్ద కనీస వసతులైన ఎలక్ట్రిసిటీ లైట్లు ఫ్యాన్లు తాగునీటి వసతి టాయిలెట్లు తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు

## గౌరవరంలో ఎన్,ఎస్,ఎస్ విద్యార్థులచే శానిటైజేషన్.



**బోగోలు మేజర్ న్యూస్:-**బోగోలు మండలం కడనూతుల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు గౌరవరం గ్రామంలో స్పెషల్ క్యాంప్ లో భాగంగా రెండవ రోజు శానిటైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ రెండవ రోజు గ్రామంలో గల పాఠశాల, అంగన్వాడి కేంద్రము, గుడి చుట్టూరు బ్లీచింగ్ చల్లినట్లు వారు తెలిపారు. అలాగే బావులలో క్లోరనైజేషన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధిక అంగన్వాడీ టీచర్ మల్లేశ్వరి సచివాలయం సిబ్బంది ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఏ కిరణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ద

## క్షుద్ర పూజలతో ఉలికిపడ్డ తాటిపర్తి గ్రామం!



**పొదలకూరు మేజర్ న్యూస్..** మండలంలో తాటిపర్తి గ్రామంలో క్షుద్ర పూజల కలకలం రేగింది. హైస్కూల్ కి వెళ్లే దారిలో గుర్తు తెలియని వ్యక్తులు ఓ కుర్చీని పెట్టి చుట్టూ పసుపు కుంకుమ చల్లి క్షుద్ర పూజలు చేశారు. అసలే పదోతరగతి పరీక్షల సమయం కావడం దానికి తోడు హైస్కూల్ కి వెళ్లే దారి కావడంతో క్షుద్ర పూజల ఆనవాళ్లు చూసి స్కూల్ కు వెళ్లే విద్యార్థులు, పొలాలకు వెళ్లే రైతులు భయాందోళనకు గురవుతున్నారు. క్షుద్ర పూజల చేసి గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేసిన వారిని గుర్తించి పోలీసులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నారాయణతోనే నెల్లూరు అభివృద్ధి సాధ్యం.

- నెల్లూరు రూపురేఖలను మార్చనున్న అండర్‌గ్రౌండ్‌డ్రైనేజీ

- 10వ డివిజన్ రేబాల వారి వీధిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ

- ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించిన మాజీ మంత్రి డాక్టర్ నారాయణ కుమార్తె షరిణి

- షరిణికి ఘనంగా స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు, స్థానిక ప్రజలు

- వైసీపీ పాలనలో అష్టకష్టాలు పడుతున్న ప్రజలు.



నెల్లూరు మేజర్ న్యూస్:నెల్లూరు సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటేసి నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు షరిణి కోరారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 10వ డివిజన్ రేబాల వారి వీధిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. డివిజన్‌లో పర్యటిస్తూ సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలంటే వైసీపీ అరాచకపాలనకు స్వస్తి చెప్పాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో డాక్టర్ పొంగూరు నారాయణను గెలిపించుకుని నెల్లూరును అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పొంగూరు షరిణి మాట్లాడుతూ తమ పర్యటనలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజల కష్టాలను, సమస్యలను తెలుసుకుంటున్నామని తెలిపారు. టీడీపీ ప్రభుత్వపాలనకు... వైసీపీ అరాచకపరిపాలన విధానానికి మధ్య తేడాను గుర్తించాలని ప్రజలను ఆమె కోరారు. నెక్లెస్‌రోడ్డును, స్వర్ణాలచెరువును, నగరంలోని పార్కులన్నింటిని అభివృద్ధి చేసింది నారాయణ మంత్రిగా ఉన్న సమయంలోనేనని చెప్పారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజి సిస్టమ్ ద్వారా నెల్లూరు రూపురేఖలు మార్చాలని ఆయన ఆలోచించారన్నారు. పూరింటి నుంచి వచ్చిన నారాయణకు పేదల కష్టాలు తెలుసని, అందుకే నిరుపేదలకు ఇంటి కలను సాకారం చేయాలని ఆకాంక్షించి వేల ఇళ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఎందుకు వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో నిరుపేదలకు ఇళ్లు పంపిణీ చేయలేదని ఆమె ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వపాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలంటే అది విజన్ ఉన్న నారాయణ వల్లే సాధ్యమవుతుందని షరిణి ఘంటాపథంగా చెప్పారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి నారాయణను గెలిపించుకుని నెల్లూరును అభివృద్ధి చేసుకుందామని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# 3 డివిజన్ లో ఎన్నికల ప్రచారం-నగరనియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎండి.ఖలీల్అహ్మద్.

**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని 3వ డివిజన్ దస్తగిరి నగర్,సాదావారిపాళెం, లక్ష్మీవిఘ్నేశ్వర నగర్, తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎండి.ఖలీల్అహ్మద్ ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖలీల్ అహ్మద్ మాట్లడుతూ జగనన్న అందిస్తున్న సంక్షేమాలు ప్రతిఒక్క ఇంట్లో ఏదో ఒక విధంగా లబ్ధి చేకూరుతుండడంతో జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి ఆంధ్ర రాష్ట్రంలో ఒక రోల్ మోడల్ అని, నెల్లూరు జిల్లాకు సంబంధించి ప్రత్యేక మేనిఫెస్టోను తయారు చేస్తున్నారని, అలాగే నగర నియోజకవర్గాన్ని ఒక మోడల్ సిటీగా చేస్తానని చెప్పడం సంతోషకరమన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలపరచి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి ని, నగర నియోజకవర్గ అభ్యర్థి అయిన నన్ను



అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంక్రాంతి అశ్విని, వైఎస్ఆర్సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటగిరి బరిలో ఇండిపెండెంట్‌గా “మెట్టుకూరు”



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలోని అనంతసాగరం మండలం లింగంగుంటకు చెందిన నెల్లూరు జిల్లా కేంద్రసహకారబ్యాంకు మాజీ చైర్మెన్, వైసిపి నేత మెటుకూరు ధనుంజయరెడ్డి గత కొంతకాలంగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సమాయత్తమవుతున్న విషయం తెల్సిందే కాగా గతంలో ఉదయగిరి నియోజకవర్గంలో చోటుచేసుకున్న పరిణామాలతో అక్కడి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని పార్టీనుండి సస్పెండ్ చేయడంతో అదే నియోజకవర్గంలో పార్టీ పరిశీలకులుగా నియమితులై పార్టీశ్రేణులతో తరచూ సమావేశాలు ఏర్పాటుచేస్తూ పార్టీకార్యక్రమాలను పరిశీలిస్తున్న ధనుంజయరెడ్డి ఆ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ పదవికోసం విశ్వప్రయత్నాల్లో ఉన్నా ఫలించనందున తాజాగా వెంకటగిరి నియోజకవర్గంలో ఇండిపెండెంట్‌గా పోటీచేసే సమాలోచనల్లో ఉన్నారు. ఈమేరకు ఇప్పటికే వెంకటగిరి నియోజకవర్గంలోని రాపూరు మండలంలో తన అనుచరులు, బంధుమిత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించగా వందలాదిగా హాజరై వైసిపి పట్టించుకొనకుండా గత రెండు ఎన్నికలప్పటినుండి నిర్లక్ష్యం చేస్తున్నదని, ఎన్నికల్లో వినియోగించుకుంటుందని, ఈదపా స్వతంత్ర అభ్యర్థిగా అశేష అనుచర,బంధుగణం కలిగిన వెంకటగిరి నుండే పోటీచేయాలని వారంతా ముక్తకంఠంతో కోరారు. గత ఎన్నికలనాటి నుండే ఆయన రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా పోటీచేస్తానని, అయితే ఎక్కడనుండి అనేది స్పష్టం కాకున్నా ఉదయగిరి నియోజకవర్గంలో చోటుచేసుకున్న వైసిపి రాజకీయపరిణామాలతో అక్కడే ఇన్‌చార్జ్‌గా నియమింపజేసుకొని అదే నియోజకవర్గంలో పోటీచేయనున్నారన్న ప్రచారం జోరుగా సాగింది. తరచూ ఆయన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలుస్తుండడం, ఉదయగిరి నియోజకవర్గ వైసిపి పరిశీలకులుగా నియమించడం, తాజా పరిణామాలతో అక్కడ కొత్త వైసిపి ఇన్‌చార్జ్‌ని నియమించాల్సి రావడంతో ఆయన ఆపదవికోసం గట్టి ప్రయత్నాలు ప్రారంభించారని ప్రచారం సాగింది. కానీ అక్కడ వైసిపి కన్వీనర్‌గా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని నియమించడంతో మెటుకూరు దృష్టి తనకు బాగా పరిచయాలున్న వెంకటగిరిపై దృష్టిసారించారు. కానీ అక్కడ ఇప్పటికే నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కన్వీనర్‌గా నియమితులై ఉన్నందున ఇక మనస్థాపానికి గురై స్వతంత్రంగా పోటీకి సిద్ధమవుతున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని అనంతసాగరం మండలం లింగంగుంటకు చెందిన మెటుకూరు ధనుంజయరెడ్డి ఆనం రామనారాయణరెడ్డికి ముఖ్య అనుచరుడుకాగా జిల్లా కేంద్రసహకారబ్యాంకు చైర్మెన్‌గా ఎన్నికై కొనసాగి బ్యాంకును లాభాలబాటలో నింపడంతోపాటు రైతులకు రుణాల సదుపాయాలను భారీగా పెంచి అశేష ఆదరణ పొందారు. కొంతకాలంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో ఆయనకు సాన్నిహిత్యం పెరిగిందని, వైసిపి ఇన్‌చార్జ్‌రేసులో మెటుకూరుకే ప్రాధాన్యత లభించే అవకాశాలు మెండుగా ఉన్నాయని, అదేజరిగితే ఈఎన్నికల్లో ఆయన ఉదయగిరి నుండే వైసిపి అభ్యర్థిగా పోటీచేయగలరని సర్వత్రా ప్రచారం సాగగా అక్కడ పరిణామాలు మారడం, ఆత్మకూరు నియోజకవర్గంలో అవకాశం లేకపోవడంతో తనకు అధికంగా అనుచరగణం,బంధువర్గం కలిగిన వెంకటగిరి నియోజకవర్గంపై దృష్టి సారించి అక్కడ తానున్న వైసిపిలో అవకాశం లభించే పరిస్థితి లేనందున ఇండిపెండెంట్‌గా పోటీ అనివార్యమైందని ఆయన అనుచరులు చెబుతున్నారు. మరి ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో త్వరలోనే స్పష్టంకానుందంటున్నారు.

# ప్రకృతిసేద్యపు ఉత్పత్తులు శ్రేష్టమైన పౌష్టికాహారం





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రకృతిసేద్యంతో లభించే ఉత్పత్తులు అత్యంత శ్రేష్ఠమైన ఆరోగ్యకరమైన పౌష్టికాహారంగా ఉంటుందని ప్రకృతివ్యవసాయప్రాజెక్టు సిబ్బంది పేర్కొన్నారు. ఆత్మకూరు మండలం కరటంపాడులో బి.సురేఖప్రసాద్‌లు ప్రకృతిసేద్యంతో సాగుచేస్తున్న కూరగాయల, ఆకుకూరల,గడ్డజాతి, పండ్ల తోటను వారు పరిశీలించారు. సిబ్బంది ప్రోత్సాహంతోనే సురేఖాప్రసాద్ ఈ విధంగా సాగుచేశారు. కాగా ఈపొలంలో సాగులోఉన్న పైరుకు చీడపీడల బెడద ఉందని గుర్తించారు. నివారణకోసం లింగాకర్షణబుట్టలు, పశువులపేడ,మూత్రం,ఇంగువల ద్రావణాన్ని (జీవామృతం)పైరు ఎదుగుదలకు వారు అక్కడే స్వయంగా తయారుచేశారు. ఈ న్యూట్రిగార్డెన్‌లో పండే కూరగాయలు, ఆకుకూరలు, గడ్డకూరలు,తీగజాతి కూరలు, పండ్లు అంగన్‌వాడీ చిన్నారులకు, గర్భవతులకు మంచి పౌష్టికాహారంగా ఉంటుందని, ప్రజలందరికీ ఆరోగ్యవంతమైనవిగా ఉంటాయని వారు పేర్కొన్నారు. రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగించకుండా ప్రకృతిసేద్యవిధానంతో పండించే పంటల ఉత్పత్తులు అత్యంత శ్రేయస్కరమని, దిగుబడులు కూడా అధికంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. రైతులు ప్రకృతిసేద్యంను అలవాటు చేసుకోవాలని, తద్వారా ప్రయోజనం పొందాలని వారు కోరారు. ఈవిధానం లాభదాయకమని వారు వివరించారు. ఈకార్యక్రమంలో ప్రకృతిసేద్యవిభాగం ఎం.టి ఎం.సుబ్బమ్మ, పిఆర్‌పి నాగరాజు, ఐబిఐసిఆర్ పి.మాధురి, ఐసిఆర్‌పి పుట్టుబోయిన సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దుర్భరం... అశ్వనీపురం గిరిజన వాసం

## -నిధులు రాక... నిర్మాణాలు సాగక...

## -గుడిసెలకే పరిమితం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రోడ్డుకు దూరంగా, పొలాల్లో నివాసాలు ఏర్పరుచుకున్న గిరిజనులు(యానాదులు) ప్రభుత్వ నిర్లక్ష్యంతో తాటాకు పూరిగుడిసెలకే పరిమితమై నివాసాలుంటూ దుర్భర పరిస్థితితో కొనసాగుతున్న వైనమిది. ఆత్మకూరు మండలం నువ్వురుపాడు మజరా అశ్వనీపురం సమీపంలోని పొలాల మధ్య జీవనం సాగిస్తున్న గిరిజనులు పలువురు దశాబ్ధకాలంగా పక్కాగృహాలకు నోచుకోవడం లేదు. గతంలో పొలాల మధ్య తాటాకు పూరిగుడిసెలు నిర్మించుకున్న ఆ గిరిజనుల్లో 12మందికి ప్రభుత్వం పక్కాగృహాలు మంజూరుచేయగా నిర్మించుకున్నారు. మిగతా 15మందికి పదేళ్ళ క్రితం పక్కాగృహాలు మంజూరుకాగా ఆగిరిజనులు ఉన్న ఇళ్ళను తొలగించి పక్కాగృహాల నిర్మాణాలు ప్రారంభించి ఆప్రక్కనే పూరిగుడిసెలు నిర్మించుకొని నివాసాలుండసాగారు. తీరా చూస్తే వారికి బిల్లులు మంజూరుకాలేదు. దాంతో ఇళ్ళ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఇక ఆ విషయం గురించి ఎందరికి మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోనందున వారికి స్వంతంగా ఇళ్ళు నిర్మించుకునే స్థోమత లేక కూలీనాలీ పనులద్వారా జీవనం సాగిస్తూ తాటాకుపూరి గుడిసెల నివాసాలకే పరిమితమయ్యారు. గిరిజనులకు ఎన్నెన్నో పథకాలు అంటున్న ప్రభుత్వాలు వారు అనాదిగా రహదారులు, సైడుకాలువలు ,తాగునీటి వసతిలేకుండా నానా అవస్థలు పడుతుండగా ఏడాదిన్నర క్రితం సిమెంటురోడ్లు నిర్మించారు. తాగునీరు అందిస్తున్నారు. సైడుకాలువలు మాత్రం నిర్మించలేదు. కాగా రెండు కుటుంబాల వారు పక్కాగృహనిర్మాణ పనులు నిలిచిపోగా ప్రక్కనే పూరిగుడిసెలు నిర్మించుకొని నివాసం ఉంటుండగా రెండేళ్ళ క్రితం ఆగుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థికసాయం అందించకపోగా కనీసం వారికైనా పక్కాగృహాలు మంజూరుచేయలేదని వారు ఆవేదనతో తెలిపారు. తమకు గతంలో నిలిచిపోయిన గృహాల బిల్లులు చెల్లించి వాటిని పూర్తిచేసుకునే అవకాశం కల్పించాలని, ఇంకా అవసరమైన వారికి పక్కాగృహాలు మంజూరుచేయాలని పదేపదే ఏళ్ళతరబడి విలేకరులకు విన్నవించినా, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు మొరపెట్టుకుంటున్నా ఏమాత్రం ఫలితం లేకపోతుందని వారు తీవ్ర ఆవేదనతో తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్కాగృహాలకు సంబంధించి బకాయిలు ఇక హుళక్కేనా అని పలువురు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వం తొలుత రాష్ట్ర విభజనతో గృహనిర్మాణానికి సంబంధించి ప్రత్యేక ఆన్‌లైన్ ఖాతాలు ఏర్పడనందున బిల్లుల చెల్లింపు నిలిచిపోయిందని అప్పట్లో అధికారులు చెబుతుండేవారు. అప్పట్లో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో 19,239గృహాలు పూర్తికాగా 3815గృహాలు వివిద దశల్లో ఉండేవి. 9242మంది గృహాల నిర్మాణాలు ప్రారంభించలేదని తెలిపారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడగా వివిద కారణాలతో మూడేళ్ళ తరువాత గృహనిర్మాణ కార్యక్రమం ఆరంభమైంది. అప్పటికే ఆత్మకూరు మండలంలో 150గృహాల నిర్మాణాలు





నిలిచిపోగా దాదాపు 50లక్షల రూపాయల బకాయిలుండేవి. అశ్వనీపురం గిరిజనకాలనీలో 14ఇళ్ళ నిర్మాణం నిలిచిపోయి ఈనాటికీ పునాదులకే పరిమితమై కన్పిస్తున్నాయి. వారికి బిల్లులు చెల్లించనందున నిర్మాణం కొనసాగించలేక పూరిగుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. నాలుగు చినుకులు పడినా తమ అవస్థలు వర్ణనాతీతంగా ఉంటాయని వారు వాపోతున్నారు. తాము నిరుపేదలం కావడంతో స్వంతంగా ఈ గృహాలను నిర్మించుకోలేకున్నామని వారు చెబుతుంటారు. గతంలో గృహాల నిర్మాణాలు పూర్తిచేసిన పలువురికి తుదిబిల్లు కూడా రాలేదని చెబుతున్నారు. నియోజకవర్గంలోని ఆరుమండలాల్లో దాదాపు 3కోట్ల రూపాయల బకాయిలున్నాయని అప్పట్లో అధికారులు తెలిపారు. నేటి అధికారులను ఆ బకాయిల గురించి అడుగగా ఇంకా చెల్లించలేదని పేర్కొన్నారు. ఏళ్ళు గడిచిపోతున్నా ఆ బకాయిల గురించి ఎవరూ పట్టించుకోనందున ఇక హుళక్కే అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా నానా అవస్థలు పడుతున్న అశ్వనీపురం గిరిజనుల గృహనిర్మాణ బిల్లులు చెల్లించాలని, లేదా కొత్త ఇళ్ళు మంజూరుచేయాలని వారు కోరుతున్నారు. రెండునెలల క్రితం అధికారులు వచ్చి తమకు ఇళ్ళు మంజూరుగురించి వివరాలు నమోదుచేసుకున్నారని, అయినా ఇంకా ఎలాంటి మంజూరులు లేవని వారు పేర్కొన్నారు. పాలకులు కానీ, ఉన్నతాధికారులుకానీ స్పందించి ఆగిరిజనుల తాటాకు గుడిసెల నివాసాలను తప్పించి పక్కాగృహాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### సచివాలయాలకు హైసెక్యూరిటీ సర్టిఫికేట్‌ల పంపిణీ



**ఉదయగిరిమేజర్‌న్యూస్.** మండలంలోని అన్నీ గ్రామ సచివాలయాల్లో ప్రజలకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికేట్లు జారీ చేసేందుకు హై సెక్యూరిటి సర్టిఫికేట్ ఫామ్స్ ను సచివాలయల కు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ తెలిపారు.ఆమె మంగళవారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ నిన్న మెన్నటి వరకు సచివాలయాల ద్వారా అందించే సర్టిఫికేట్లపై సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రం వుండదన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల నేపధ్యంలో ఎన్నికల కోడ్ అమలులోవున్నందున సర్టిఫికెట్లపై సీఎం జగన్మోహన్రెడ్డి బొమ్మలేకుండా దృవపత్రాలు జారీచేసేలా ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు ప్రభుత్వం దృవపత్రాలు అందించిందన్నారు. ఇక పై సవివాలయాల ద్వారా సర్టిఫికేట్లను నూతన హైసెక్యూరిటీ ఫాంపైనే ఇవ్వాలన్నారు.

### పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై అవగాహన



**ఉదయగిరి మేజర్ న్యూస్ :** స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఎన్నికలకు నియమించబడిన ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై జిల్లా నోడల్, కోఆర్డినేటింగ్ అధికారులు వెంకట్రావు, శ్రీనివాసులు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు నియమించినబడిన ఉద్యోగులకు ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అందులో ఏలాంటి తప్పిదాలు లేకుండా బ్యాలెట్ ఫారాలను పూర్తి చేసి తమ ఓటు హక్కు వినియోగించుకొనేలా చూడాలన్నారు. ప్రతి మండలం నుంచి డీటీ, సీనియర్ అసిస్టెంట్, లకు అవగాహన కల్పించామని, వారు అందుబాటులో ఉండి గెజిటెడ్ అధికారిచే సంతకం చేయించి బాక్సులో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో రాజారమేష్ ప్రేమ్ కు మార్, ఏఆర్వో నె ప్రూబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరు ఎన్నికల కోడ్ అమలును పాటించాలి



**ఉదయగిరిమేజర్ న్యూస్.** ఉదయగిరి మండలంలో ప్రతి ఒక్కరు ఎన్నికలకోడ్ అమలును పాటించాలని మండల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ అధికారిణీ డి.ఈశ్వరమ్మ పేర్కొన్నారు. ఆమె మంగళవారం మండలంలోని గండి పాళెం, వెంగళరావునగర్ గ్రామాల్లో మోడల్ కోడ్ఆఫ్ కండక్ట్ ప్రతి ఒక్కరు ఎన్నికల కోడ్ అమలును పాటించాలని .ఆయా గ్రామాల్లో ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు ప్రచార శిలాఫలకాలను గుర్తించి. వాటిని పూర్తిగా మూయించివేశారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో కోడ్ ఆఫ్ కాంటాక్ట్ను పక్కాగా అమలుచేస్తున్నామన్నారు. ఈకార్యక్రమం లోఈ వోపీఆర్డీ ఎన్.మల్లిఖార్జునరావు సిబ్బంది పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయండి..!

**బూత్ స్థాయి నాయకులే పార్టీకి వారదులు ..!**

**సార్వత్రిక ఎన్నికలకు జరగనున్న 54 రోజులే అత్యంత కీలకం..!**

**టిడిపి ప్రతి కార్యకర్తను కాపాడుకుంటా, వారికి అండగా ఉంటా ..!**

**బూత్ స్థాయి నాయకులతో ఉదయగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్..!**



**జలదంకి, మేజర్ న్యూస్:–** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసుకుని ప్రతి ఓటర్ని గుర్తించి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించాలని ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సురేష్ పేర్కొన్నారు. బొమ్మ రాజు చెరువు సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో జలదంకి మండలం బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. జలదంకి మండల కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి అధ్యక్షతన క్లస్టర్ ఇంచార్జి మండపల్లి మాల్యాద్రి సారధ్యంలో రైతు అధ్యక్షులు పి భాస్కర్ రెడ్డి నేతృత్వంలో ఎనిమిది మంది యూనిట్ ఇన్చార్జీలు 47 మంది బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకొని ఓటర్లకి దగ్గర కావాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు కి ఎన్నికల సంఘం వచ్చే నెల 15 వరకు అవకాశం ఇచ్చిందని ఈ అవకాశాన్ని బూత్ కన్వీనర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జరగనున్న 54 రోజులు అత్యంత కీలకమని ఈ సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీ కార్యాలయం నుండి మేనేజర్ మరియు ఇతర సిబ్బంది అందుబాటులో ఉంటామని ఎవరికి ఎలాంటి సందేహాలు, ఎదురైన తెలియపరచాలన్నారు. బూత కన్వీనర్లు అందరికీ ఓటర్ల లిస్టు తో పాటు రెండు టీ షర్టు రెండు టోపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ ప్రసార పాంప్లెట్లు సూపర్ సిక్స్ పథకాల నమోనాతో కూడిన కార్డు తెలుగుదేశం పార్టీ సంచితో ఇవ్వడం జరిగింది. విలువైన సమాచారం సేకరించేందుకు తగిన రిజిస్టర్ అందజేశారు. మండలంలోని జనసేన బిజెపి నాయకులతో కలిసి బూతు కన్వీనర్ కమిటీని ఏర్పాటు చేసుకొని ముందుకు పోవాలన్నారు. తెలుగుదేశం గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ బూతు స్థాయి నాయకులే పార్టీకి వారదులు అని ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి పార్టీని అధికారం లోనికి తీసుకురావాలన్నారు. ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఓటమిని జీర్ణించుకోలేక అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని పసలేని విమర్శలను పట్టించుకోవద్దన్నారు. మీకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా మాతో పంచుకోవాలని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా గెలవాలని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మనకు భవిష్యత్ అని తెలిపారు. బూతు స్థాయిలో మీ పనితీరును బట్టి ప్రాధాన్యత ఉంటుందన్నారు. కనుక ప్రతి ఒక్కరు కష్టపడి విజయానికి తోర్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలదంకి మండలం యూనిట్ ఇన్ చార్జీలు బూత్ కన్వీనర్లు ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# కూల్లూరులో చెన్నకేశవ స్వామి బ్రహ్మోచావాలు



**కలువాయిమేజర్ న్యూస్** మండలంలోని కుల్లూరు గ్రామంలోని చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. నేటి సాయంత్రం మాజీ ఎం ల్ సి మాదాసు గంగాధరం ఇంటి నుండి బయలుదేరి గ్రామ సమీపంలోని పుట్ట వద్ద పుట్ట మట్టిని మేళతారాలతో దేవస్థానం తీసుకువచ్చి, విష్వకసేన పూజ, పుణ్యాహవాచనము, రక్షాబంధనం, ఆచార్య రుత్వికరణ, మృత్సం గ్రహణం, అంకురార్పణ కార్యక్రమాలు జరిగాయి.అనంతరం వచ్చిన భక్తులకు తీర ప్రసాదాలు అందజేస్తారు ఈ కార్యక్రమంలో ఆలయ సింగిల్ ట్రష్టి ప్రభాకర్, కలువాయి మండల జెసిఎస్ కన్వీనర్ మాదాసు యజ్ఞ పవన్, భక్తులు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

# పైపులైన్లు మరమ్మత్తులు చేయించండి మహాప్రభో



**రాపూరు మేజర్ న్యూస్:** రాపూరు అరుంధతి వాడ పదో వార్డులో ఉన్న వాటర్ ట్యాంక్ పైపులైన్ లీకులవడంతో గత 20 రోజులుగా గ్రామస్తులకు సరిగా నీళ్లు అందడం లేదని దీనితో తాగడానికి, నిత్యవసరాలకు నీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారని అందుకు సంబంధించి రాపూరు గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించడం లేదని తక్షణం సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి త్వరగా పైప్లైన్లు మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బస్టాండులో సమస్యలమయం

**-ఆటోల బెడద**



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో అధునాతన బస్టాండు నిర్మించినా సమస్యలు తాండవిస్తున్నాయంటూ ప్రయాణీకులు, డ్రైవర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ నడిబొడ్డున గతంలో ఉన్న మున్సిపల్ బస్టాండును అధికారులు పగులగొట్టి రెండేళ్ళు దుకాణాలపంచన ప్రయాణీకులు పడిగాపులుండే పరిస్థితి కల్పించారు. గత ఏడాది స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తమ ఎంజిఆర్‌ట్రస్ట్ ద్వారా స్వంత నిధులు 4.5కోట్ల రూపాయలతో అధునాతన బస్టాండు నిర్మించారు. అది చూసేందుకు అధునాతనమే కానీ సౌకర్యవంతం కాదని సర్వత్రా అభిప్రాయపడుతుంటారు. ఆ బస్టాండులో కేవలం 32కుర్చాలు వేయడంతో అధికంగా ప్రయాణీకులు నిలబడి, ఫ్లాట్‌ఫారాలపై కూర్చొని బస్సులకోసం వేచిఉంటారు. బస్టాండులో మంచినీటి వసతి కల్పించలేదు. అధికంగా దుకాణాలు నిర్మించగా టిఫెన్, భోజనం లభించే సౌకర్యం కల్పించలేదు. ప్రయాణీకులు బస్టాండుకు దూరంగా వెళ్ళి టిఫిన్, భోజనం చేసి వద్దామంటే ఈలోగా బస్సులు వెళ్ళిపోతాయనే బెంగ వెంటాడుతుంది. ఇదిలా ఉండగా బస్సులు ఒకవైపే నిలిచేలా తక్కు ఫ్లాట్‌ఫారాలు నిర్మించగా క్కడ జాగా తక్కువగా ఉండగా ఓఅంచున ఆటోలు అధికంగా నిలబడిఉండడంతో బస్సులు వెనక్కివచ్చి తిప్పుకోవడం ఇబ్బందికరంగా ఉంటోంది. ఆటోలకు ప్రత్యేక స్థలం కేటాయించలేదు. వాటిని నియంత్రించడంలో తరచూ ఆర్టీసీ ప్రతినిధులకు,ఆటోవాలాలకు వాగ్వివాదాలు జరుగుతుంటాయి. ప్రతినిత్యం ఈ విధమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మరి వాటిని గురించి మున్సిపల్ అధికారులు స్పందిస్తారా, ఆర్టీసీవారు స్పందిస్తారా, పోలీసులు స్పందిస్తారా లేక ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజలే స్పందించాలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# అన్నకు వెన్నుపోటు పొడిచి టికెట్ తెచ్చుకున్న నీకు కాకర్లను విమర్శించే స్థాయి కాదు-చంద్ర మధు



**వరికుంటపాడు మేజర్ న్యూస్** ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దగ్గర లేనిపోని అసత్యాలు చెప్పి అన్నకు వెన్నుపోటు పొడిచి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ను విమర్శించే స్థాయి కాదని వరికుంటపాడు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చంద్ర మధుసూదన్ తెలిపారు. మంగళవారం నాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకర్ల సురేష్ అమెరికా నుంచి వస్తే, మరి రాజగోపాల్ రెడ్డి బెంగళూరు నుంచి రాలేద అని ప్రశ్నించారు. కాకర సురేష్ రెండు సంవత్సరాల నుంచి నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద ప్రజలకు ఎన్నో విధాలుగా సహాయం చేస్తూ, అన్నా క్యాంటీన్లు, సంజీవని ఆరోగ్య రథం, పెళ్ళికానుక, నిరుద్యోగులకు ఉపాధి కార్యక్రమాలు, ఆసుపత్రిలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అన్న లాగ సేవ చేస్తుంటే రాజగోపాల్ రెడ్డి కనీసం పిల్లికి బిచ్చమైన పెట్టాడా అని ప్రశ్నించారు. ముందు సొంత మండలంలోని నందవరం నందిపాడు రోడ్డు వేసి ప్రజలను ఓటు అడగాలని తెలిపారు. సొంత మండలం అయిన వరికుంటపాడు మండలంలో పుట్టి పెరిగిన లోకల్ అభ్యర్థి కాకర్ల సురేష్ అని ,నాన్ లోకల్ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి అన్న విషయాన్ని ముందు ఆయన తెలుసుకుంటే మంచిదని తెలిపారు. అమెరికాలో సంపాదించుకున్న డబ్బును పంచాలని వచ్చిన వ్యక్తి కాకర్ల సురేష్ అని ఇక్కడ ఎమ్మెల్యే అయ్యి ఉదయగిరి ప్రజల ధనాన్ని లూటీ చేయాలని వచ్చిన వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అన్న విషయం ఉదయగిరి నియోజకవర్గం ప్రజలు తెలుసుకోవాలని తెలిపారు. సంపాదించుకున్న దాన్ని దాచుకునేది నువ్వైతే సంపాదించింది పంచే వ్యక్తి కాకర్ల అని తెలిపారు. ముందు మేకపాటి రాజగోపాల్ రెడ్డి సొంత నియోజకవర్గం ఆత్మకూరు నియోజకవర్గం పోయి రాజకీయాలు చేసుకుంటే హుందాతనంగా ఉంటుందని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఎలాగైనా గెలవాలని ఆసత్యాలు మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ పోక మహేష్, తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, నాయకులు మాజీ మండల కన్వీనర్ ఆంద్రా బాల గురువారెడ్డి, ఎంపీటీసీ మధు,మాజీ జెడ్పిటిసి భోగినేని శ్రీనివాసులు, మాజీ మండల కన్వీనర్ నాగభూషణం, మాజీ సొసైటీ అధ్యక్షులు కామేపల్లి వెంకటరత్నం పుల్లయ్య నాయుడు, మాదాల చంద్ర,వెంకటయ్య,శివరామిరెడ్డి,చంద్ర నరసయ్య పాల్గొన్నారు

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో ఉచిత మెడికల్ క్యాంపు.

**నెల్లూరు మేజర్ న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎం.ఎస్.ఆర్. స్పాస్టిక్స్ సెంటర్ నందు మెడికల్ క్యాంపుల నిర్వహణలో భాగంగా డా. వై.శ్రీనివాసరావు, బి.హెచ్.ఎం.ఎస్., ఎం.ఎస్.సి. బి.ఎన్.ఆర్. హెూమియో హాస్పిటల్, శోభన్ నగర్, నెల్లూరు వారి బృందంతో స్పాస్టిక్స్ సెంటర్ కు విచ్చేసి దాదాపు 65 మంది మానసిక వికలాంగులైన పిల్లలను పరిశీలించి, వారి వ్యాధి లక్షణములను గమనించి ఉచితంగా ఒక వారం కు సరిపడా మందులను అందించారు. పిల్లలకు సేవలందించుట చాలా సంతృప్తిగా ఉన్నట్లు , రాబోవు రోజులలో మరెన్నో మెడికల్ క్యాంపులను నిర్వహిస్తామని, తమ వంతుగా సహాయ సహకారాలను అందిస్తామని, పిల్లలకు సంబంధించిన ట్రీట్మెంట్ తగ్గింపు ఖర్చులతో, ఉచితంగా మందులు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంనకు ఎంసీ మెంబర్, అడ్వైజర్ దాసరి రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ మస్తానయ్య, కోకన్వీనర్ ఎన్.బలరామయ్య నాయుడు, ప్రిన్సిపాల్ పి.గురునాథరావు , రెడ్ క్రాస్ సిబ్బంది హాజరైనారు. డా. వై.శ్రీనివాసరావుని రాజేంద్ర ప్రసాద్, ప్రిన్సిపాల్ , సిబ్బంది ఉచిత రీత్యా సత్కరించి వారి సేవలను కొనియాడారు.




# క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయండి..!

**బూత్ స్థాయి నాయకులే పార్టీకి వారదులు ..!**

**టిడిపి ప్రతి కార్యకర్తను కాపాడుకుంటా, వారికి అండగా ఉంటా ..!**

**బూత్ స్థాయి నాయకులతో ఉదయగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్..!**



**వింజమూరు మేజర్ న్యూస్** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసుకుని ప్రతి ఓటర్ని గుర్తించి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించాలని ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సురేష్ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని బొమ్మ రాజు చెరువు సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో జలదంకి మండలం బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు.జలదంకి మండల కన్వీనర్ కె మధుమోహన్ రెడ్డి అధ్యక్షతన క్లస్టర్ ఇంచార్జి మండపల్లి మాల్యాద్రి సారధ్యంలో రైతు అధ్యక్షులు పి భాస్కర్ రెడ్డి నేతృత్వంలో ఎనిమిది మంది యూనిట్ ఇన్చార్జీలు 47 మంది బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకొని ఓటర్లకి దగ్గర కావాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు కి ఎన్నికల సంఘం వచ్చే నెల 15 వరకు అవకాశం ఇచ్చిందని ఈ అవకాశాన్ని బూత్ కన్వీనర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జరగనున్న 54 రోజులు అత్యంత కీలకమని ఈ సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీ కార్యాలయం నుండి మేనేజర్ మరియు ఇతర సిబ్బంది అందుబాటులో ఉంటామని ఎవరికి ఎలాంటి సందేహాలు, ఎదురైన తెలియపరచాలన్నారు. బూతు కన్వీనర్లు అందరికీ ఓటర్ల లిస్టు తో పాటు రెండు టీ షర్టు రెండు టోపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ ప్రసార పాంప్లెట్లు సూపర్ సిక్స్ పథకాల నమోనాతో కూడిన కార్డు తెలుగుదేశం పార్టీ సంచితో ఇవ్వడం జరిగింది. విలువైన సమాచారం సేకరించేందుకు తగిన రిజిస్టర్ అందజేశారు. మండలంలోని జనసేన బిజెపి నాయకులతో కలిసి బూతు కన్వీనర్ కమిటీని ఏర్పాటు చేసుకొని ముందుకు పోవాలన్నారు. తెలుగుదేశం గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ బూతు స్థాయి నాయకులే పార్టీకి వారదులు అని ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి పార్టీని అధికారం లోనికితీసుకురావాలన్నారు. బూతు స్థాయిలో మీ పనితీరును బట్టి ప్రాధాన్యత ఉంటుందన్నారు. కనుక ప్రతి ఒక్కరు కష్టపడి విజయానికి తోర్పాటును అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జలదంకి మండలం యూనిట్ ఇన్ చార్జీలు బూత్ కన్వీనర్లు ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో ఉచిత మెడికల్ క్యాంపు.

**నెల్లూరు మేజర్ న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎం.ఎస్.ఆర్. స్పాస్టిక్స్ సెంటర్ నందు మెడికల్ క్యాంపుల నిర్వహణలో భాగంగా డా. వై.శ్రీనివాసరావు, బి.హెచ్.ఎం.ఎస్., ఎం.ఎస్.సి. బి.ఎన్.ఆర్. హెూమియో హాస్పిటల్, శోభన్ నగర్, నెల్లూరు వారి బృందంతో స్పాస్టిక్స్ సెంటర్ కు విచ్చేసి దాదాపు 65 మంది మానసిక వికలాంగులైన పిల్లలను పరిశీలించి, వారి వ్యాధి లక్షణములను గమనించి ఉచితంగా ఒక వారం కు సరిపడా మందులను అందించారు. పిల్లలకు సేవలందించుట చాలా సంతృప్తిగా ఉన్నట్లు , రాబోవు రోజులలో మరెన్నో మెడికల్ క్యాంపులను నిర్వహిస్తామని, తమ వంతుగా సహాయ సహకారాలను అందిస్తామని, పిల్లలకు సంబంధించిన ట్రీట్మెంట్ తగ్గింపు ఖర్చులతో, ఉచితంగా మందులు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంనకు ఎంసీ మెంబర్, అడ్వైజర్ దాసరి రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ మస్తానయ్య, కోకన్వీనర్ ఎన్.బలరామయ్య నాయుడు, ప్రిన్సిపాల్ పి.గురునాథరావు , రెడ్ క్రాస్ సిబ్బంది హాజరైనారు. డా. వై.శ్రీనివాసరావుని రాజేంద్ర ప్రసాద్, ప్రిన్సిపాల్ , సిబ్బంది ఉచిత రీత్యా సత్కరించి వారి సేవలను కొనియాడారు.

## గ్యాస్ సిలిండర్ల లారీ బోల్తా



జలదంకి, మేజర్ న్యూస్:-జలదంకి నుంచి కడప కు వెళ్తున్న గ్యాస్ సిలిండర్ల లారీ అదుపు తప్పి చిన్నక్రాక వద్ద బోల్తా పడింది. డ్రైవర్ వాహనాన్ని నడుపుతూ మంచి నీరు బాటిల్ తీసుకొనేందుకు ప్రయత్నించగా లారీ బోల్తా పడిందని స్థానికులు తెలిపారు. డ్రైవర్ కు ఏటువంటి ప్రమాదం లేకపోవడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

## షార్ కాలనీలో రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలకు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్....** నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అదాల ప్రభాకర్ రెడ్డి గారి విజయాన్ని ఆకాంక్షిస్తూ రూరల్ నియోజకవర్గంలోని 20వ డీవిజన్లోని కొండాయపాలెం షార్ కాలనీలో ఆ డివిజన్ ఇన్చార్జి తాళ్లూరు సురేష్ బాబు ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం సాయంత్రం చేపట్టారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ఎన్నికలలో వైఎస్సార్సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు జిల్లా అభివృద్దే ధ్యేయంగా నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేణుంబాక విజయ సాయి రెడ్డిలను మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ -2 ఉపాధ్యక్షులు దువ్వూరు భాస్కర్ రెడ్డి, కొండూరు దిలీప్ కుమార్ రెడ్డి, షేక్ రసూల్, కట్ట ఏడుకొండలు, రాజా, ప్రసన్నమ్మ, సువార్తమ్మ, స్థానిక మహిళలు, షార్ కాలనీ వాసులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువకుడు సేవకుడు విద్యావంతుడు టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ కావడం మన అదృష్టం..!

## దళితుల వ్యతిరేక వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపుదాం..!

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటగిరి పరిశీలకులు జన్ని రమణయ్య..!





**వింజమూరు మేజర్ న్యూస్** మెట్ట ప్రాంతం మైన ఉదయగిరి నియోజకవర్గానికి యువకుడు ఉత్సాహవంతుడు సేవకుడు విద్యావంతుడు శ్రీ కాకర్ల సురేష్ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మొదటి జాబితాలోనే ప్రకటించడం మన అదృష్టమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటగిరి పరిశీలకులు జెన్ని రమణయ్య పేర్కొన్నారు.వింజమూరు మండల కేంద్రంలోని బొమ్మరాజు చెరువు సమీపంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జన్ని రమణయ్య మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో మూడు పర్యాయాలు పోటీ చేసి ఒక పర్యాయం గెలిసిన మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు గారి సేవలు జాతీయస్థాయిలో ఉపయోగించుకోవాలన్న కారణంతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ ఉపాధ్యక్ష పదవిని ఇచ్చి గౌరవించడం మనందరం గుర్తుంచుకోవాలన్నారు. కాకర్ల సురేష్ అనేక సేవా కార్యక్రమాలతో ఉదయగిరి నియోజకవర్గంలో దూసుకుపోయారన్నారు. అటువంటి నాయకుని నాయకత్వంలో పనిచేయడం మనందరి అదృష్టంగా భావించాలన్నారు. వైసిపి ప్రభుత్వం దళితుల వ్యతిరేక పార్టీ అన్నారు. ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు దళితులంతా కంకణ బద్దులై టిడిపిని గెలిపించాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అనేకమంది దళితులు అసువులు బాసారన్నారు. కనుక మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థి కాకర్ల సురేష్ ని అదేవిధంగా నెల్లూరు ఎంపీ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉప్పుటూరు సుధీర్ బాబు ఎస్సీ సెల్ కన్వీనర్ గంగపట్ల వెంగయ్య కావలి చిన్న గంగపట్ల హొజరత్ శెట్టిపల్లి మధు లక్ష్మణ్ కావలి ప్రభాకర్ తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

# వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధామిశెట్టి సుధీర్ నాయుడు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో రాజకీయ లో ఉన్న కుటుంబం నుండి దామిశెట్టి సుదీర్ నాయుడుకు వైసీపీ పార్టీ అధిష్టానం ఆయన చేసిన సేవలకు ఫలితంగా గుర్తించి వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా దామిశెట్టి సుధీర్ నాయుడు నియమించడం జరిగింది.ఈ కుటుంబం నుండి అనేకమంది కావలి రాజకీయాల్లో కలిగి యానాది రెడ్డి కాలంలో నుండి అనేక రాజకీయ పదవులు పొంది కావలి పట్టణ ప్రజలను సేవలందించారు. మండల ప్రెసిడెంట్ గా జడ్పిటిసి గాను కాపు కాపు మహిళగా పదవులు పొందారు. వీరి బాబాయ్ దామిశెట్టి పూర్ణ చంద్రయ మండల ప్రెసిడెంట్గా పనిచేసి కాపులు చాటారు మరొక బాబాయ్ దామిశెట్టి మల్లికార్జున జిల్లా మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గా వీరితండ్రి దామిశెట్టి శ్రీనివాస్ నాయుడు కావలి మున్సిపల్ కౌన్సిలర్ గా ఎంపికై మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక సమయంలో కొన్ని రాజకీయ సమీకరణ నేపథ్యంలో పదవి కోల్పోయారు. మరల ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాపులకి పెద్దపీట వేసి దామిశెట్టి సుధీర్ నాయుడుకి వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పదవిని ఇవ్వడం జరిగింది. కావలి నియోజకవర్గం లో ఒక బలమైన వర్గం కలిగిన కాపు నాయకుడు వీరి తండ్రి దాంశెట్టి శ్రీనివాస్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా రాజకీయాలకు సుపరిచితుడు, కాపు సామాజిక వర్గానికి బలమైన నాయకులు దామిశెట్టి కుమారుడు చిన్న వయసునుండే కళాశాల రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ, నాయకత్వ లక్షణాలు కలిగి రాణిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి స్పందిస్తూ, తన వంతుగా గత ఐదు సంవత్సరాల నుండి వైఎస్ఆర్సిపి పార్టీకి సేవలందిస్తూ, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సహకారం జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో జిల్లా స్థాయి పదవి చేపట్టి కాపు రాజకీయనాయకులు సుధీర్ నాయుడు మాట్లాడుతూ, వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తనకు ఈ పదవి ఇవ్వడం కాపులకు ఇచ్చే గౌరవం గా భావిస్తానని ఆయన తెలుపుతూ, కృతజ్ఞతలు తెలిపారు. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి విజయానికి కృషి చేస్తానని, అలాగే పార్టీ బలోపేతానికి తనవంతు బాధ్యత నిర్వహిస్తామని తెలిపారు.

# జగన్ రెడ్డి ని శాశ్వితంగా ఇంటికి పంపేందుకు జనం సిద్ధం

## -టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంచల బాబు యాదవ్



ఉదయగిరి మేజర్ న్యూస్ . జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్ రె డ్డిని రాష్ట్ర ప్రజలు శాశ్వితంగా ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ పేర్కొన్నారు. స్థానిక చెంచురామయ్య అతిథిగృహంలో మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కలయికను ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. ప్రజాగళం సభకు ప్రజల నుంచి ఊహించని స్పందన వచ్చిందన్నారు. ఈ పొత్తు రాష్ట్రాభివృద్ధికి ఎంతో అవసరమన్నారు. జగన్ రె డ్డితో పొత్తుకు ప్రజలు, రాజకీయ పార్టీలు సిద్ధంగా లేరన్నారు. 2019లో ఒక్క అవకాశమని చెప్పి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ఘనత జగన్ కు దక్కుతుందన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్న వైసీపీకి రానున్న ఎన్నికల్లో చరమగీతం పాడతారన్నారు. టీడీపీ అధిష్టానం నిర్ణయించిన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ను అత్యధిక మెజార్టీతో గెలిపించేం దుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్న తరుణంలో 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి మంచి రోజులు వసా యన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, నాయకులు మాబాషా, సందానీ, అరుణమ్మ, మేస్త్రీ వెంకటేశ్వర్లు, సురేష్ అంబటి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు..

# కాకర్ల పరిచయ కార్యక్రమం జయప్రదం చేయండి

**ఉదయగిరి మేజర్ న్యూస్.**స్థానిక చెంచురామయ్య అతిథిగృహంలో గురువారం ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పరిచయ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని వెంకటరామారావు, మేకపాటి చంద్రశేఖర్రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్లు పాల్గొంటారన్నారు. కావున మండలంలోని ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## చేవూరి వెంకటయ్య కు నివాళులర్పించిన కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో 12వ వార్డుకు చెందిన చేవూరు వెంకటయ్య మృతి చెందారు. కావలి తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్యా కృష్ణారెడ్డి రెడ్డి అనారోగ్యంతో ఉన్నప్పటికీ విషయం తెలుసుకున్నవెంటనే చనిపోయిన వెంకటయ్య నివాసానికి చేరుకొని భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మహా జన సైన్యం కావలి పట్టణ పార్టీ కార్యాలయం ప్రారంభించిన కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక మున్సిపల్ వార్డు 12 లో మహాజన సైన్యం జాతీయ అధ్యక్షులు చేవూరు సురేంద్ర ఏర్పాటు చేసిన మహాజన సైన్యం పట్టణ కార్యాలయాన్ని కావలి అసెంబ్లీ టిడిపి, జనసేన, బిజెపిఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి మంగళవారం ప్రారంభించారు. వార్డ్ లో కృష్ణారెడ్డికి మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం తెలుగుదేశం పార్టీ అభిమానులు బాణాసంచా పేలుస్తూ పూలవర్షం కురిపిస్తూ కృష్ణారెడ్డికి ఘన స్వాగతం పలికారు. స్థానిక ట్రంకు రోడ్లను పెట్రోల్ బంకు వద్ద నుండి ర్యాలీగా మహాజన సైన్యం కార్యాలయానికి తరలివచ్చారు అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమంలో కార్యాలయాన్ని కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారీగా టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఐఓసీ ప్యానెల్ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన.. ఏజెన్సీ డీలర్ పులిగుంట మహేష్ రెడ్డి



**జలదంకి, మేజర్ న్యూస్:**-ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఎంపిక చేసే అత్యున్నత సేవలు అందించిన గ్యాస్ ఏజెన్సీలకు బహుమతి ప్రధానం చేయుచున్నది. అందులో భాగంగా జలదంకి లోని శ్రీ మాలకొండ స్వామి గ్యాస్ ఏజెన్సీకి 63 లో ఒక స్థానం లభించింది. ఈ సందర్భంగా ఏజెన్సీ డీలర్ పులిగుంట మహేష్ రెడ్డికి ఐఓసీ చైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య చేతుల మీదగా ముంబైలో జరిగిన బహుమతి ఉత్సవంలో బహుమతి అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ 63 మందిలో దేశవ్యాప్తంగా బహుమతి అందుకున్న వారిలో నాకు స్థానం లభించడం గర్వకారణంగా ఉందన్నారు. రానున్న కాలంలో వినియోగదారులు కు ఇంకా మెరుగైన సేవలు అందించడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని ఆయన అన్నారు. బహుమతి రావడానికి కారుకులైన అధికారులు, వినియోగదారులు, సిబ్బందికి ఏజెన్సీ డీలర్ పులిగుంట మహేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పశువులు రోడ్లపై సంచరిస్తే తరలింపు తప్పదు





## - ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ

**నెల్లూరు,మేజర్‌న్యూస్:**నగరవ్యాప్తంగా ప్రధాన రోడ్లమీద వాహనదారులకు అడ్డంకిగా మారిన పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, వాటిని గోశాలకు తరలిస్తామని నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం, వాకర్స్ రోడ్డు, మూలాపేట తదితర ప్రాంతాల్లో సంచరిస్తున్న పశువులను కల్లూరుపల్లి గోశాలకు మంగళవారం తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ వాహన ప్రమాదాలకు కారణభూతమవుతున్న రోడ్లపై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పశువులను గోశాలకు తరలించి వాటి సంరక్షణ బాధ్యతలను నగరపాలక సంస్థ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. పశువులను యజమానులు వాళ్ల ప్రాంగణాలలోనే ఉంచుకోవాలని, రోడ్లపై వదిలితే తప్పనిసరిగా వాటిని గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు. పశువుల యజమానులకు గతంలోనే హెచ్చరిక నోటీసులు జారీ చేసి ఉన్నామని, మీడియా మాధ్యమాల ద్వారా ప్రకటించి ఉన్నామని తెలిపారు.

**- ప్రణాళికాబద్ధంగా పారిశుద్ధ్య నిర్వహణ పనులు**

నగర వ్యాప్తంగా అన్ని డివిజనుల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని తెలిపారు. నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను ఆయన పర్యవేక్షించారు. రంజాన్ మాసం సందర్భంగా డ్రైను కాలువల్లో పూడికతీత పనులను క్రమంతప్పకుండా చేపడుతూ, మురుగు నీటి ప్రవాహానికి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దోమల నివారణా చర్యల్లో భాగంగా అన్ని డ్రైను కాలువల్లో క్రమం తప్పకుండా దోమల లార్వా నివారణా మందు పిచికారీ చేస్తున్నామని వెల్లడించారు.నగర వ్యాప్తంగా అన్ని డివిజనుల్లో ఎదిగిన దోమల నివారణకు భారీ వాహనాల సాయంతో ఫాగింగ్ చర్యలు చేపడుతున్నామని, వాహనాలు ప్రవేశించలేని సన్నటి వీధులు, పాత భవనాలు, మురుగు ప్రాంతాలలో మనిషి ఆధారిత ఫాగింగ్ మెషీన్లతో నివారణా చర్యలు చేపడుతున్నామని డాక్టర్ తెలిపారు. ప్రజలంతా బాధ్యతగా చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించాలని, పర్యావరణ హితమైన రీ సైక్లింగ్ ప్రక్రియకు అందరూ సహకరించాలని డాక్టర్ వెంకట రమణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్ వైజర్ సురేంద్ర, ఇన్స్పెక్టర్లు షరీఫ్, చంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

# జనం మెచ్చిన నాయకుడు జగనన్న

## అభివృద్ధి చేశారు ఆశీర్వదించండి.

## ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్.** ప్రజలు మెచ్చిన నాయకుడు జగనన్న అని, రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమం జరిగిందని, రానున్నసార్వత్రిక ఎన్నికల్లో మరోమారు ప్రజలందరూ ఆశీర్వదించి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం ఏఎస్ పేట మండలం చౌటభీమవరం, గుడిపాడు, రంగన్నపాడు, అబ్బాసాహెబ్ పేట, కొత్తపల్లి గ్రామాల్లో విజయాభవయాత్రను నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారుప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి ప్రభుత్వం నుంచి వారికి అందిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ జగనన్నను ఆశీర్వదించాలని కోరుతూ విజయాభయాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రలాపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, వారే ముందుకు వచ్చి ఘన స్వాగతం పలుకుతూ పార్టీ విజయానికి కృషి చేస్తామని చెబుతుండడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారుగత ఐదు సంవత్సరాలలో ప్రతి సామాజిక వర్గం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఆ అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలను ఓటు అడిగే హక్కు వైఎసార్సీపీకే ఉందని తెలిపారు గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఏం చేశారో వివరించి అప్పుడు ఓట్లు అడగాలని పేర్కొన్నారు.దళారులతో పనిలేకుండా నేరుగా ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు లబ్దిదారులకు అందేలా చేసిన మొట్టమొదటి నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, దేశంలో ఇంత మంచి పద్ధతి ఎక్కడా లేదని తెలిపారుజగనన్న అందించిన సంక్షేమాన్ని చూసిన ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారని, ఇప్పటి వరకు సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్లుగా ముఖ్యమంత్రి పనిచేశారని, ఎన్నికల్లో వైఎస్సార్సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట జడ్పీటీసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ ఎంపీపీ బి పద్మజా రెడ్డి జె సి ఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష అనుముసముద్రం ఉపసర్పంచ్ షేక్ షేరాజ్ అలీ మండల వైఎస్ఆర్సీపి నాయకులు సురా శ్రీనివాసులు రెడ్డి గూడా భాస్కర్ రెడ్డి తిరుమలరావు రవీంద్రారెడ్డి కోటిరెడ్డి రాజవోలు సొసైటీ అధ్యక్షులు కల్లూరు ప్రభాకర్ రెడ్డిఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**సంక్షేమాభివృద్ధికి రూ.35 కోట్లు**

గత ఐదు సంవత్సరాల కాలంలో చౌటభీమవరం, గుడిపాడు పంచాయతీలలోని ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమాభివృద్ధి కోసం రూ.35 కోట్ల వరకు అందచేయడం జరిగిందని వివరించారు. చౌటభీమవరంలో డీబీటీ, నాన్ డీబీటీ పథకాల రూ.15.36 కోట్లు అందచేయడం జరిగిందని, వైఎస్సార్ జలకళ పథకం ద్వారా 12 బోర్లు ఏర్పాటు చేశామని వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 12 అభివృద్ధి పనుల కోసం రూ.40లక్షలు అందించడం జరిగిందని, 409 మంది రైతుల భూసమస్యలను పరిష్కరించడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం ఇంత భారీ స్థాయిలో ఏనాడు నిధులు అందచేయలేదని పేర్కొన్నారు

గుడిపాడు పంచాయతీలో సంక్షేమాభివృద్ధి కోసం రూ.14.07 కోట్లు అందచేయడం జరిగిందని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.40లక్షలు అందచేశామని అన్నారు. 21 బోర్ల ఏర్పాటు ద్వారా రూ.14.70 లక్షలు అందచేశామని అన్నారు. 209 మంది రైతుల సమస్యలు పరిష్కరించడం జరిగిందని తెలిపారు రానున్న రోజుల్లో ఆయా గ్రామాల్లో ప్రజలు,ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకోచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. సోమశిల ఉత్తరకాలువ నుండి పిడబ్యాడి చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్, భూమి లేని పేదలకు భూ పంపిణీతో పాటు తారురోడ్ల నిర్మాణాలు,ఇతర మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఆయా గ్రామాలలో ప్రజలు కోరిన విధంగా ఆర్ఓ వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేస్తామని అన్నారు.

దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో రానున్న మన ప్రభుత్వంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, ప్రజలందరూ సహకరించి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు

## నేలటూరు పాలెం లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ.



**ముత్తుకూరు మార్చి 19( మేజర్ న్యూస్)** మండలంలోని నేలటూరు పాలెం లో మంగళవారం సాయంత్రం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిర్వహించారు. పార్టీ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. సమన్వయకర్త రాజగోపాల్ రెడ్డి, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సోమిరెడ్డికి స్వాగతం పలికారు. గ్రామం నడిబొడ్డున ఏర్పాటుచేసిన సభా వేదికపై మాజీ మంత్రి సోమిరెడ్డి మాట్లాడారు. ఐదు సంవత్సరాల వైకాపా పరిపాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యంఅయినట్లు ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రజలకు మంచి చేయలేకపోయారని మాజీ మంత్రి సోమిరెడ్డి ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో తాను సర్వేపల్లి నియోజకవర్గం నుండి పోటీ చేయడం ఖాయమని ఈ విషయంలో సందేహం లేదని ఆయన తెలిపారు. అదేవిధంగా గ్రామాన్ని పునరావాసం కల్పించే ప్రక్రియలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మాజీ జనరల్ సెక్రటరీ విష్ణువర్ధన్ రావు ,మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు మునిరెడ్డి, జనరల్ సెక్రటరీ మల్లికార్జున్ యాదవ్, తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కాంతారావు, మైనార్టీ నాయకులు షేక్ అలిముత్తు, అబ్దుల్ షఫి ఉల్లా , తెలుగు యువత కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి దండు శ్రీనివాసులు, స్థానిక నాయకులు బిజెపి ,జనసేన పార్టీల నాయకులు, జనార్ధన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొండ బిట్రగుంట బ్రహ్మోత్సవాలు ప్రారంభం.



**బోగోలు మేజర్ న్యూస్ :-** బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల ను ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామ్ మాలాద్రి ఆధ్వర్యంలో మంగళవారం గిరి ప్రదర్శన ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామ్ మాలాద్రి మాట్లాడుతూ మార్చి 19వ తారీకు నుండి 25వ తారీకు వరకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేసిందని, ఇతర రాష్ట్రాల నుండి బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కుబడులు తీర్చుకునేందుకు వస్తారని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం కోసం రవాణా శాఖ వారు కావలి, నెల్లూరు నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారన, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ సీనా నాయక్, కార్య నిర్వహణ అధికారి అరవ రాధాకృష్ణ ,ఆలయ కమిటీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జలాశయాన్ని సందర్శించిన ట్రైని కలెక్టర్ ప్రాజెక్టు నివేదికలో భాగంగా పర్యటన

అనంతసాగరం (మేజర్ న్యూస్) సోమశిల జలాశయాన్ని మంగళవారం ట్రైని కలెక్టర్ సందర్శించారు. ట్రైనీలో భాగంగా జలాశయాలు, రిజర్వాయర్ల స్థితిగతులపై ప్రాజెక్టు నివేదికను రూపొందించే క్రమంలో భాగంగా సోమశిల ను సందర్శించారు.జలాశయానికి నీటి వనరుల లభ్యత ఎలా లభిస్తుంది, ప్రాజెక్టు నుండి నీటి పంపిణీ, ఉత్తర దక్షిణ కాలువల సామర్థ్యత, కె ఎఫ్ ఎఫ్ సి కెనాల్ ద్వారా మద్రాస్ కు నీటి పంపిణీ, జలాశయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనుల తీరు వాటి పురోగతి, బహుళార్థ సాధక ప్రాజెక్టుగా నిర్వహించబడుతున్న పరిస్థితులను ఆమె అధికారుల నుండి సేకరించారు.